

సారంగాపూర్ : పెంబట్ల పోలింగ్ కేంద్రంలో సెల్ఫీ దిగుతున్న మహిళలు


రాయికల్‌లో ఓటుహక్కు వినియోగించుకున్న యువతి


మల్లాపూర్ : వేంపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు బారులుతీరిన గ్రామస్తులు


కథలాపూర్ : చింతకుంటలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్న మహిళలు

ప్రశాంతంగా పోలింగ్

జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల పరిధిలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయమే ఓటు వేసేందుకు పెద్దఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులుతీరారు. ప్రత్యేకంగా కేటాయించిన వీల్‌చైర్లలో వృద్ధులను పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చారు. కేంద్ర బలగాలతోపాటు పోలీసు బృందాలు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఆయా గ్రామాల్లోని కేంద్రాలను అధికారులు పరిశీలించారు. తొలిసారి ఓటుహక్కు వినియోగించుకున్న యువతీ, యువకులు ఆనందం వ్యక్తంచేశారు.

– సాక్షి నెట్‌వర్క్


మెట్‌పల్లి రూరల్ : ఓటుహక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్


మెట్‌పల్లి : చంటిపాపతో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వస్తున్న మహిళ


జగిత్యాలరూరల్: లక్ష్మీపూర్‌లో తొలిసారి ఓటువేసిన యువతులు


అమెరికా నుంచి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న అక్కాచెల్లెలు


జగిత్యాల : ఓటుహక్కు వినియోగించుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ సెక్రటరీ అయేషా మస్రత్ ఖాన్


కోరుట్లటౌన్: కోరుట్లలో ఓటేసి సిరా చూపుతున్న మహిళలు


ఇబ్రహీంపట్నం: వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న పోలీసు బలగాలు


కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత


కొండగట్టు : నాచుపల్లిలో వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న సిబ్బంది



ధర్మపురి : దమ్మన్నపేటలో ఓటువేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు


రాయికల్: ఓటుహక్కు వినియోగించుకున్న ఉద్యోగులు

క్లుప్తంగా

తగ్గిన పోలింగ్ శాతం

జగిత్యాల: వందశాతం పోలింగ్ లక్ష్యంగా అధికారులు విస్తృత చర్యలు చేపట్టినా జిల్లాలో 2018లో కన్నా ఈసారి పోలింగ్ శాతం తక్కువగానే నమోదైంది. ఈసారి ఎన్నికల్లో మహిళలు, దివ్యాంగులు, యువతకు ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసినా దాదాపు ప్రతి నియోజకవర్గంలో సుమారు 5 శాతం పోలింగ్ తగ్గింది. 2018 ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గంలో 80.02శాతం, కోరుట్లలో 75.55, జగిత్యాలలో 78.33 శాతం పోలింగ్ నమోదు కాగా, గురువారం జరిగిన ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గంలో 77.50, కోరుట్లలో 73.68, జగిత్యాలలో 73.54 శాతం పోలింగ్ జరిగింది. దాదాపు ప్రతి నియోజకవర్గంలో 2–3 శాతం వరకు పోలింగ్ తగ్గింది.

మొరాయించిన ఈవీఎంలు

- రెండు పోలింగ్ బూత్‌ల్లో ఆలస్యంగా మొదలైన పోలింగ్

పెగడపల్లి: మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈవీఎంలు మొరాయించాయి. పెగడపల్లిలో 263, నామాపూర్‌లో 266 పోలింగ్ బూత్‌ల్లో ఏర్పాటు చేసిన ఈవీఎంలు సాంకేతిక లోపంతో కొద్ది సేపు మొరాయించాయి. దీంతో ఎన్నికల సిబ్బంది వాటిని సరిచేశారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ గంట ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో ఓటర్లు చాలాసేపు ఓటువేసేందుకు వేచిచూడాల్సి వచ్చింది.

ఓటు కోసం.. విదేశాల నుంచి వచ్చి

- ఓటుహక్కు వినియోగించుకున్న పలువురు యువకులు

రాయికల్: సమాజంలో ఓటుహక్కు ఉండి కూడా కొందరు వినియోగించుకోవడం లేదు. కాగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు ప్రతి ఎన్నికల్లో విదేశాలనుంచి వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు యువకులు తమ ఇతర దేశాల నుంచి వచ్చి తమఓటు హక్కును వినియోగించుకున్నారు. 'సాక్షి'తో తమ అనుభవాలను ఇలా పంచుకున్నారు.


సిరా గుర్తు పెడుతున్న ఎన్నికల సిబ్బంది

ప్రతిసారి ఓటువేస్తా



నేను ఉపాధి నిమిత్తం దుబాయ్‌లో ఓ కంపెనీని నడిపిస్తూ కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నా. 15 ఏళ్లుగా అసెంబ్లీ, పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికలకు తప్పకుండా దుబాయ్ నుంచి వచ్చి ఓటుహక్కు వినియోగించుకుంటున్నా.

– సురతాని మల్లారెడ్డి, రాయికల్

ఓటుహక్కు వజ్రాయుధం



నేను ఉపాధి నిమిత్తం ఓమన్ దేశానికి వెళ్లి ఉద్యోగం చేస్తున్నా. ఓటు వేసేందుకు ఓమన్ దేశం నుంచి వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నా. ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది. మంచి నాయకుడిని ఎన్నుకోవడం ఆనందాన్ని ఇచ్చింది.

– కట్కం రామకృష్ణ, రాయికల్

రెండ్రోజులు ముందుగానే



నేను ఖతర్‌లో జాబ్ చేస్తున్నా. ఎన్నికల్లో ఓటు హక్కు వి నియోగించుకునేందుకు రెండ్రోజుల ముందుగానే గ్రామానికి వచ్చా. ఎన్నో ఏళ్ల తర్వాత ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.

– దూకంటి శేఖర్, కుమ్మరిపల్లి, రాయికల్

దుబాయ్ నుంచి వచ్చా



నేను దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నా. ఎన్నికల కోసం ఉదయం గ్రామానికి వచ్చా. మొదటగా ఓటువేసి అనంతరం కుటుంబ సభ్యులతో గడిపాను. ఓటుహక్కు ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఉంటుంది.

– ఎనుగంటి నవీన్, కిష్టంపేట, రాయికల్

ఆనందంగా తొలిఓటు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తొలిసారి ఓటుహక్కు రావడంతో గురువారం ఉదయమే పోలింగ్ కేంద్రానికి చేరుకొని యువత ఓటు వేశారు. ఓటువేసిన అనంతరం వేలికి సిరా చుక్క చూపుతూ పోలింగ్ కేంద్రం వద్ద ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా తొలిసారి ఓటు వేసిన యువత అభిప్రాయాలు వారి మాటల్లోనే..

ఓటు విలువ తెలిసింది

పెగడపల్లి/కోరుట్ల: నేను బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నా. ఈ ఏడాది నూతన ఓటుర్‌గా నమోదు చేసుకున్నా. గురువారం జరిగిన సా.దారణ ఎన్నికల్లో మొదటి సారిగా ఓటుహక్కు వినియోగించుకున్నా. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంత విలువ ఉందో తెలిసింది. ఓటు ద్వారా సమర్థ నాయకుడిని ఎన్నుకునే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉంది.

–తోట గ్రీష్మ వెంగళాయిపేట


సంతోషంగా ఉంది



తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకున్నా. ఓటు రూపంలో ప్రజల భవిష్యత్ బాగుంటుదన్న విషయాన్ని గ్రహించాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ జరగాలి. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంలాంటిదని ఓటుహక్కును బాధ్యతగా భావించి ఓటువేశా.

– కాంపెల్లి మమత, పెగడపల్లి

మొదటిసారిగా ఓటువేశా



నాకు మొదటిసారిగా ఓటుహక్కు వచ్చింది. అమ్మా నాన్నతో కలిసి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నా. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే ప్రతి ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. మొదటి సారి ఓటు వేయటం సంతృప్తిగా ఉంది. రాజ్యాంగం ప్రతి పౌరునికి 18 ఏళ్లకే కల్పించిన గొప్ప వజ్రాయుధం ఓటు. సమర్థులైన నాయకులను ఎన్నుకునేందుకు ఓటు హక్కుతోనే సాధ్యం.

– నడికట్ల శ్రీజ, కోరుట్ల , జగిత్యాల

మురికికుంటలుగా ఖాళీ స్థలాలు..


మెట్‌పల్లి: మురికికుంటను తలపిస్తున్న ఈ ఖాళీ స్థలం 12వ వార్డులోనిది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో సమీప ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు ఈ స్థలంలోకి వచ్చి చేరుతోంది. దీంతో అది మురికికుంటగా తయారై దోమలు వ్యాప్తిచెంది. రోగాలబారిన పడే అవకాశం ఉంది. ఈ ఒక్కటే కాదు..పట్టణంలో చాలా వార్డుల్లో ఖాళీ ప్లాట్ల పరిస్థితి ఇలాగే ఉండగా స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాలు లేక అవస్థలు

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామల్లోని ప్రజలకు అందుబాటులో పోలింగ్ కేంద్రాలు లేక ప్రజలు అవస్థలు పడ్డారు. మండలంలోని ఏడుమోటలపల్లి, రాంభద్రునిపల్లి, శాలపల్లి గ్రామ పంచాయితీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. గురువారం జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు శాలపల్లి ఓటర్లు లింగాపూర్, రాంభద్రునిపల్లి, రాజరాంపల్లి ఓటర్లు ఎల్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఆటోలు, ద్విచక్ర వాహనాలపై తమ ఓటు హక్కును వినియోగించుకో వాల్సి వచ్చింది. తమ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు లేకపోవడతో ప్రతి సాధారణ ఎన్నికల్లో ఇదే తంతు కొనసాగుతుందని వారు వాపోతున్నారు. దీంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టండి

కోరుట్లటౌన్: పట్టణంలోని కల్లూర్‌రోడ్ సమీకృత మార్కెట్ ఆవరణలో వేసిన టైల్స్ కొంతమేర ధ్వంసమయ్యాయి. సంబంధిత అధికారులు మరమ్మతులు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. వెంటనే సంబధిత అధికారులు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల : రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899